క్లుప్తంగా

నేడు పుస్తక ఆవిష్కరణ

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో ఆదివారం 'చంద్రోదయం' పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు ఆశాభారతి సమితి అధ్యక్ష, కార్యదర్శులు రామశర్మ, నారాయణగౌడ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ సభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని తూడుకుర్తి గ్రామంలో శనివారం మెంటపల్లి రాములు రైతు సంక్షేమ సమితి అభినందన సభ వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని, అందుకు రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మిద్దె మల్లేష్, అచ్చంపేట నియోజక ఇన్‌చార్జి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి ఘన సన్మానం



ఉప్పునుంతల: మండలానికి నూతనంగా వచ్చిన ఎస్‌ఐ వెంకట్‌రెడ్డిని శనివారం కాంగ్రెస్ మండల నాయకులు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, ఉమామహేశ్వరం దేవస్థాన కమిటీ డైరెక్టర్ లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా డాక్టర్ రజని



అమ్రాబాద్: మండల ప్రత్యేకాధికారిణిగా డాక్టర్ రజని(ఏడీ ఫిషనరీష్) శనివారం అమ్రాబాద్‌లో బాధ్యతలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల చదువు, మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఎంపీడీఓ వెంకటయ్య, మండల విద్యాధికారి బాలకిషన్, సిబ్బంది ప్రత్యేకాధికారిణి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

పోస్టర్ విడుదల



కల్వకుర్తిరూరల్: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే పీడీహెచ్ అర్ధశతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఆ సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈ నెల 24న ఉస్మానియా యూనివర్సిటీలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో లెక్చరర్ సదానందం గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు రాము, సాయి, కార్తీక్, అర్జున్ పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెంలో ఐద్వా మహాసభలు

కల్వకుర్తిరూరల్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను శనివారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో మహిళా సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ నెల 21, 22, 23 తేదీలలో భద్రాద్రి కొత్త గూడెంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు పద్మ, జయమ్మ తెలిపారు. ఈ మహాసభలకు సంఘం జాతీయ నాయకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బృందాకరత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల, కృష్ణవేణి, అరుణ, సునిత, మయూరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

తాడూరు: పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై శనివారం మండల కేంద్రంలో కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. సంస్కృతిక సారథి కళాకారులు పాటలతో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువకులు గంజాయి, మద్యం మత్తుకు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు జల్లి కృష్ణ, శివనాగులు, భాస్కర్, రేణుక పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం పేదప్రజలకు అండగా ఉండి అనేక పథకాలను అమలుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్ రెడ్డి, కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.

వసతుల వినియోగంలో నిర్లక్ష్యం

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులున్నా వాటిని వినియోగించటం లేదని కళాశాల అధికారులపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండిపడ్డారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ మాడల్ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో స్కిల్ యూనివర్టీ స్టడీ సెంటర్ ఏర్పాటు కోసం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న అన్ని వసతులపై ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. కాలేజీ రికార్డులను పరిశీలించారు. కళాశాల కొనసాగుతున్న సమయంలో విద్యార్థులు అక్కడే ఉండటంతో వారి వద్దకు వెళ్లి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా కళాశాల వసతిగృహాలపై కళాశాల సిబ్బంది పర్యవేక్షణ పెంచాలని, పోలీసులు సైతం నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. మరోసారి కళాశాల తనిఖీకి ఆకస్మికంగా వస్తానని అప్పటికి మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసునేలా ఉన్నతాధికారులకు సిఫారస్ చేస్తానని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట కళాశాల ప్రిన్సిపల్ డా. శ్రీపాద శర్వాణి, కళాశాల అధ్యాపకులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రానికి చెందిన శ్రీరాం, శివకుమార్‌లు బ్యాడ్మింటన్ పోటీలో పాలమూరు యూనివర్సిటీ నుంచి సౌత్ జోన్ చెన్నైలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పెద్దకొత్తపల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ నాయకులు రఘుపతిరెడ్డి తెలిపారు. ఆల్‌ఇండియా యూనివర్సిటీ పరిధిలోకి ఎంపికైన వారిని సన్మానించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



తెలకపల్లి: రాష్ట్ర స్థాయి పోటీలకు మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రావు, ఇంద్రకుమార్‌లు శనివారం తెలిపారు. ఈ నెల 16, 17 తేదీలలో జిల్లా కేంద్రంలోని నిర్వహించిన కళా ఉత్సవ పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 10వ తరగతికి చెందిన వినోద్‌కుమార్, భరత్, అజయ్‌గౌడ్, 9వ తరగతికి చెందిన చరణ్‌తేజ్, జశ్వంత్‌రెడ్డిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల కరస్పాండెంట్‌లు సురేందర్‌రావు, ఇంద్రకుమార్, ప్రిన్సిపల్ దీపాశెభస్టేయన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ట్రస్మా ఆధ్వర్యంలో ఎంఈఓలకు సన్మానం

పెద్దకొత్తపల్లి: తెలంగాణ రికగ్నైజ్‌డు స్కూల్ అసోసియేషన్ కొల్లాపూర్‌లో ఎంఈఓలను ట్రస్మా సభ్యులు రామానుజన్, ఎంఈఓలను శ్రీనివాస్‌లురెడ్డి, ఇమాన్యుయల్ సన్మానించారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పెద్దకొత్తపల్లి ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ట్రస్మా అధ్యక్షులు రఘుపతిరెడ్డి, ట్రెజరర్ నయూం, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అందరికి సమన్యాయం



మన్ననూర్: కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, తుల్సానాయక్ పేర్కొన్నారు. మన్ననూర్‌లోని వివిధ కాలనీలకు చెందిన ఆరుమంది లబ్ధిదారులకు ప్రభుత్వం తరుపున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో హన్మంత్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సైదులు, నర్సింహ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వాడకంపై విద్యార్థులకు పరీక్ష



పెంట్లవెల్లిలోని గర్ల్స్‌హైస్కూల్‌లో సెల్‌ఫోన్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రామన్‌గౌడ్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్‌హైస్కూల్‌లో సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు సెల్‌ఫోన్ వాడకం, విచక్షణ జ్ఞానంపై ఎస్‌ఐ రామన్‌గౌడ్ పరీక్ష నిర్వహించారు. సెల్‌ఫోన్ వల్ల ఎంత పరిజ్ఞానం ఉందో, ఏ సందర్భంలో వాడాలో పరీక్ష రూపంలో రాసి చూపించాలని ఎస్‌ఐ పరీక్ష నిర్వహించారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి



నగదు బహుమతులు అందజేస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేందుకే సహాయకులకు మూడు రోజుల శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ భరత్ కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకే ప్రతి మంచినీటి సహాయకుడు చేస్తున్న పనిలోనే నైపుణ్యం సాధించేందుకు శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న సహాయకులందరికి క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ శివశంకర్, కవిత, ఎంపీఓ బ్రహ్మచారి, ఆయా గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి



మాట్లాడుతున్న ఏపీఎం నిరంజన్

తెలకపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలని జెండర్ స్పెషలిస్ట్ వెంకటమ్మ, ఐకేపీ ఏపీఎం నిరంజన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో శ్రీ శక్తి భవనంలో మండల మహిళా సమైక్య కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 14 కాంపోనెంట్లు ఉన్నాయన్నారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్స్, మిల్క్ ఆనిమల్ డెయిరీఫాం, కోడిపిల్లల పెంపకం, మదర్ యూనిట్, మొబైల్ పీస్ రిటైల్, మిల్క్ పార్లర్, మీసేవ, ఈవెంట్ మేనేజర్, మెనేజ్‌మెంట్, మండల సమైక్య క్యాంటీన్, సోలార్ యూనిట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెస్, కస్టమర్ ఐరింగ్ సెంటర్ వంటి పథకాలను అమలు పర్చాలని మహిళలకు సూచించారు. ప్రతి గ్రామ సంఘం నుంచి వచ్చిన అధ్యక్షులకు, పీసీలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ లింకేజ్ నుంచి మండల టార్గెట్ 603 సంఘాలకు రూ.10 కోట్ల 9 లక్షల 65 వేల టార్గెట్ పూర్తి అయ్యిందన్నారు. కార్యక్రమంలో అర్చన, గాయత్రి, అమృత, రాములమ్మ, బాలమ్మ, శాహిన్, శిరీష, మల్లమ్మ, చంద్రకళ, అంజనమ్మ, సీసీలు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలను నాగర్‌కర్నూల్‌కు తరలించాలి



అదనపు కలెక్టర్ దేవసహాయానికి వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్: నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించడం సరైంది కాదని, తక్షణం ఆ కళాశాలను నాగర్‌కర్నూల్‌కు తరలించాలని అదనపు కలెక్టర్ దేవ సహాయానికి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాలను షాద్‌నగర్ నియోజకవర్గంలోని కమ్మదనంలో ప్రైవేట్ భవనానికి తరలించినట్లు తెలిపారు. అక్కడ ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే గురుకుల పాఠశాలను కమ్మదనంలో నడిపిస్తున్నట్లు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనప్పటికీ ఆ కళాశాలను పాలెంలో కొనసాగిస్తున్నారని, తక్షణమే ఆ కళాశాలను కొల్లాపూర్‌కు మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కొండనాగులలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న క్లాస్‌మెంట్ క్లబ్ ప్రతినిధులు

బల్మూర్: మండలంలోని కొండనాగుల, బల్మూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం క్లాస్‌మెంట్ క్లబ్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రాయోజిత పథకం(ఎన్‌ఎంఎంఎస్) కోసం ఎంట్రన్స్ రాసే ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం విష్ణుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ప్రతి నెల అందించే రూ.1000 పథకం కోసం రాసే అర్హత పరీక్షకు ఈస్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో క్లాస్‌మెంట్ క్లబ్ జిల్లా కార్యదర్శి పరమేశ్వర ప్రసాద్, ప్రతినిధులు గణేష్, శ్రీధర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, కవిత, అరుణ, యాదవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు చెల్లించాలని దీక్షలు

నాగర్‌కర్నూల్ రూరల్: మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్, పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం పాత కలెక్టరేట్ ఆవరణలో మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓల ప్రకారం వేతనాలు పెంచాలని, 8 గంటల పనిదినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరిగిన కోటి రూపాయాల అవినీతిపై విచారణ చేయాలని, నిధుల అవతవకలపై కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్, వేతనాలను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కందికొండ గీత, పాదిల రామయ్య, గోపస్ లక్ష్మన్, కార్మికుడు బీముడు, వెంకటరాములు, శేకర్, కురుమయ్య, ఎల్లమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

విస్తృతంగా ఎక్సైజ్ దాడులు



పానకం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కల్వకుర్తి రూరల్: నాటుసారా తయారీ అమ్మకాలను అడ్డుకునేందుకు ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తర్నికల్ తండా, రెడ్యాతండా, జయప్రకాష్‌నగర్ తండాలలో దాడులు చేశారు. 23 లీ.ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 820 లీ.ల బెల్లం పానుకం ధ్వంసం చేశారు. 30 కేజీల పటికను స్వాధీనం చేసుకొని 5 కేసులు నమోదు చేశారు. ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ జిల్లెల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌టీఎస్ హైదరాబాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ మహబూబ్‌నగర్, డీటీఎఫ్ నాగర్‌కర్నూల్ సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సీఐ బాలకృష్ణారెడ్డి, రాజ్యలక్ష్మి, అరుణ, సతీష్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ ఎస్‌ఐ బాలరాజు, సిబ్బంది ఉన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యం చేరుకోవాలి



వెల్దండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంఈఓ చంద్రుడు

వెల్దండ: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని ఇన్‌చార్జి ఎంఈఓ చంద్రుడు తెలిపారు. వెల్దండలోని కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయకూడదన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో జోసేఫ్, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, శోభరాణి, ప్రిన్సిపల్ స్రవంతి, పాఠశాల చైర్ పర్సన్ భారతమ్మ, తదితరులు ఉన్నారు.

పిల్లల చదువుపై శ్రద్ధ ఉండాలి..

ఉప్పునుంతల: పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని ఎంఈఓ చంద్రశేఖర్ సూచించారు. శనివారం మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పాఠశాల హెచ్ఎం ఖాలిక్, ఉపాధ్యాయులు రామస్వామి, గోపి, శ్రీనివాసులు, శ్యామల, వసంతకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

చారకొండ: పాఠశాల విద్యార్థులపై తల్లిదండ్రులు బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎం భగవాన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, వారి ప్రవర్తనపై నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, కమలాకర్, అంజయ్య, రాజేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గీత, జంగయ్య, మల్లికార్జున్, బాలాజీ, రామకృష్ణ, రామరాణి, విద్యార్థుల తల్లిదండ్రుల, తదితరులు ఉన్నారు.

'పాలమూరు-రంగారెడ్డి' పనుల వద్ద చోరీ

నాగర్‌కర్నూల్ క్రైం: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల వద్ద ఇనుప సామగ్రి చోరీకి గురైన సంఘటన మండలంలోని కుమ్మెర గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ గోవర్ధన్ వివరాల ప్రకారం.. కుమ్మెర సమీపంలో జరుగుతున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల వద్ద మెగాకంపెనీలో జేసీబీ, హిటాచీ, ప్రొక్లైనర్లకు సంబంధించిన విడిభాగాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గమనించిన కంపెనీ యజమాన్యం శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించి కంపెనీ అడ్మినిస్ట్రేటర్ నాగేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

మన్ననూర్: శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్ గ్రామానికి 5 కిలో మీటర్ల దూరం అటవీ సమీపంలో అదృశ్యమైన యువకుడి ఆచూకీ లభ్యం కావడంతో అటవీశాఖ అధికారులు, సిబ్బంది, పోలీసులు, నల్లమల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు రోజుల క్రితం నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ఈదయ్య కనిపించకుండా పోయిన సంఘటన విధితమే. ఈదయ్యకు సంబంధించిన బైక్, తదితర ఆధారాలు లభించి ఆయన కనిపించకపోవడంతో అమ్రాబాద్ సీఐ శంకర్ ఆధ్వర్యంలో అడవిని జల్లెడ పట్టారు. క్రమంలో శనివారం వంగూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పెట్రోల్ బంకు వద్ద కనిపించిన ఈదయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో యువకుడి అదృశ్యమైన సంఘటనకు తెరపడింది.

మద్యం దుకాణం తనిఖీ

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ పరిధిలోని మద్యం దుకాణాన్ని హైదరాబాద్ ఎస్‌టీఎఫ్ ఎస్‌ఐ బాలరాజు ఆధ్వర్యంలో శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ 1, ఆర్ 2 బుక్కులను పరిశీలించారు. మద్యంలో కల్తీ జరిగిందా? అనే విషయాన్ని పరీక్షించారు. ఎస్‌ఐ బాలరాజు వివరణ కోరగా, రొటీన్‌గానే తనిఖీ చేసినట్లు తెలిపారు.

దిష్టిబొమ్మ దహనం

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో హిందూ వ్యతిరేక శక్తుల దిష్టిబొమ్మను భజరంగ్ దళ్ నాయకులు శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ సుంకరి పురేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో పులిభరత్, శివకృష్ణయాదవ్, పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ పథసంచలన్

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో శనివారం శ్రీరామాంజనేయస్వామి దేవాలయం నుంచి వాసవి ఫంక్షన్‌హాల్ వరకు ఆర్‌ఎస్‌ఎస్ పథసంచలన్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కోల కిషోర్‌కుమార్, ఆర్‌ఎస్‌ఎస్ పాలమూరు విభాగ్ కార్యవాహక పత్తికొండ రాము హాజరై ప్రసంగించారు.

పత్తి క్వింటాల్‌కు రూ.10 వేలు ఇవ్వాలి

తాడూరు: రైతులు పండించిన పత్తి క్వింటాల్‌కు రూ.10 వేలు గిట్టుబాటు ధర కల్పించాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఆకునెల్లికుదురు, మేడిపూర్, అంతారం గ్రామాల్లో ఆయన పర్యటించి పొలాల దగ్గర రైతు కూలీలతో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి రైతులు నష్టానికి గురైనట్లు తెలిపారు. సీసీఐ ద్వారా ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.10 వేలు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు ఊశన్న, లక్ష్మయ్య, అర్జున్, చంద్రయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



కొల్లాపూర్: తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్స్ అసోసియేషన్(ట్రస్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. నియోజకవర్గంలోని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్మా గౌరవ అధ్యక్షులు రామానుజం, అధ్యక్షులు రఘుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ.నయూం, వెంకటేష్, కోశాధికారి శివకుమార్ ఉన్నారు.

పాఠశాలలు తనిఖీ

లింగాల: మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లపల్లి, కోమటికుంట, దాత్తారం పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని ఎంఈఓ పరిశీలించారు. ఇటీవల విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచనలు, సలహాలు ఇచ్చారు.

రైతులను ఆదుకోవాలి

కొల్లాపూర్: అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కొల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. అకాల వర్షాలకు మొక్కజొన్న, వరి సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్యక్రమంలో రైతులు వెంకటస్వామి, రాముడు, శంకరయ్య, గోపాల్, చంద్రు తదితరులున్నారు.

తపస్ సభ్యత్వ నమోదు

అమ్రాబాద్: తెలంగాణ ప్రాంత(తపస్) ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం అమ్రాబాద్, పదర మండలాల్లోని పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు పెంట్యానాయక్, భరత్, భాస్కర్, రమేష్, గోవర్ధన్, సతీష్ ఉన్నారు.